# విద్యార్థిని మృతికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలి



**కారేపల్లి, కెరటం న్యూస్**

ఖమ్మం నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్న ఇంద్రపల్లి హరిణి (18) మృతికి కారణమైన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. శుక్రవారం కారేపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ. ఖమ్మంలో నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ చదువుతు సెలవుల నిమిత్తం హరిణి తన స్వగ్రామమైన జూలూరుపాడు మండలం వెంకటాపురం గ్రామానికి వెళ్లిందన్నారు. ఆమె తల్లి కూలి పనికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి బాత్రూం వెనుక భాగంలో హరిణి నిర్జీవంగా శవశీగ పడి ఉండటాన్ని గుర్తించారని తెలిపారు.హరిణి ఒంటిపై గాయాలు, రక్తపు మరకలు, దుస్తులుచిరిగిపోయి ఉండ టంతో ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. హరిణి మృతికి గల కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేసి, హంతకులను గుర్తించి తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఉమావతి డిమాండ్ చేశారు. దేశంలో బాలికలు, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో మైనర్ బాలికలను మోసం చేయడం వంటి ఘటనలు రోజు రోజు కు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దిశ, నిర్భయ, పోక్సో వంటి చట్టాలు ఉన్నప్పటికీ మహిళలు, బాలికలపై అఘాయిత్యాలను పూర్తిగా అరికట్టడంలో అధికార యంత్రాంగం, పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక ప్రలోభాలకు, రాజకీయ ఒత్తిళ్లకుతలొగ్గకుండా పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి, బాధ్యులనుచట్టపరంగా కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవా లని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు.

# ఐలమ్మ ధైర్యసాహసాలు ఎప్పటికీ ఆదర్శమే



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వీరనారి చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం ఆమెకు నివాళులర్పిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ప్రజల హక్కుల కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ పోషించిన పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిందని నామ వెల్లడించారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ హక్కుల కోసం ఐలమ్మ చూపిన ధైర్యం, సంకల్పం ఎంతో గొప్పవని నామ స్పష్టం చేశారు. సామాజిక అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఆమె పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందని వివరించారు. ముఖ్యంగా మహిళలు తమ హక్కుల కోసం ధైర్యంగా ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

# టింబర్ డిపోలను వేరే చోటకు తరలించాలి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జనావాసాల మధ్య వున్న కట్టెల మండలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలని జూవీ పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మరియు అఖిల పక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది. శుక్రవారం శ్రీనివాసనగర్ 27 వ డివిజన్ లోని వెంకట సాయి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులు హాజరైనారు. త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినసమావేశంలో తొలుత సి.పి.ఐ.యం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్ జనావాసాల మధ్య వున్న కట్టెల మండీలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలనే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. సిపిఐయం పార్టీ తరపున బండారు రమేష్ ప్రవేశ పెట్టిన తీర్మానానికి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైనా అఖిలపక్షాల అన్ని పార్టీలు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయి. మొదటగా సిపిఐయం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ గత 15 రోజులు గా శ్రీనివాస నగర్ ఇండ్ల తొలగింపు కు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఏ ఒక్కరి ఇండ్లు కూల్చుడానికి వీలు లేదని త్రీ టౌన్ పార్టీ చేపట్టిన పోరాటంలో జిల్లా సిపిఐయం పార్టీ దఫాల వారిగా చేసిన పోరాటాల కృషితో రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి స్థానిక నివాసుల ఇండ్లు కూల్చివేయకుండా ఆపుకోగలిగామని ఈ సందర్భంగా అన్నారు. శ్రీనివాస నగర్ కు చెందిన సుమారు 500 కుటుంబాల విషయంలో న్యాయ పోరాటానికైనా మరే ఇతర త్యాగాలకైన సిపిఐయం జిల్లా పార్టీ ఎల్లపుడు సిద్ధంగా వుంటుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన అన్ని రాజకీయ పార్టీల ను ఉద్దేశిస్తూ, సి.పి.ఐ.యం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్ జనావాసాల మధ్య వున్న కట్టెల మండీలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ మద్దతు తెలపడన్నీ స్వాగతించారు. శ్రీనివాసనగర్ లో ని జనావాస ప్రాంతం నివాసిత ప్రాంతంగా పలు స్కూళ్లతో విస్తరించిందని గతంలో మారుమూలగా ప్రాంతంగా వున్నప్పుడు ఏర్పాటు చేసుకున్న టింబర్ డిపోలు, కట్టెల మండీలు ద్వారా వెలువడుతున్న దమ్ము ధూళి కాలుష్యం నివాసిత ప్రాంత్రాల పై దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. ఇట్టి ధూళి వలన శ్వాసకోస వ్యాధులు, అలర్జీ, క్యాన్సర్ వట్టి వ్యాధులు సోకే అవకాశం వుందన్నారు. చుట్టు అనేక స్కూళ్ళు వుండటం ఈ సందర్భంగా అధికార పార్టీ కూడా స్థానిక మంత్రి సహకారంతో బాధ్యతగా వ్యవహరించి స్థానిక నిరుపేదల పక్షాన ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించి వారి ఇండ్లను తొలగించకుండా శాస్వాత పరిష్కారం చేసే దిశగా ప్రయత్నిం చాలని కోరారు. సిపిఐయం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు మాట్లాడుతూగతకొన్ని రోజులుగా శ్రీ నివాస నగర్ ప్రాంతం సమస్య పై సిపిఐయం పార్టీగా బాధితులకు నష్టం జరగకుండా, వారి ఇండ్లను కూల్చివేతకు గురికాకూడదనే లక్ష్యంతో పోరాటం చేస్తుదని అన్నారు. స్థానికులకు జారీ చేసిన నోటీసులకు ప్రతిఘటిస్తూ మునిసిపల్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నూరు. అదే విధంగా న్యాయపరమైన చర్యల్లో భాగంగా అన్ని రాజకీయ పార్టీల కంటే ముందే హైకోర్టులో రిట్ దాఖలు చేసాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా శ్రీనివాస నగర్ లోని ఇండ్లను కూల్చనీయం అని స్థానిక బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. కాంత మంది దుష్టులు తమ స్వలాభాపేక్షతో నిరు పేదల ఇండ్లను ఖాళీ చేసే కుట్ర పన్నారని, అట్టి బాధితుల వెంట సిపిఐయం పార్టీ ఎప్పుడు అండగా వుంటుందన్నారు. బి.ఆర్. ఎస్ పార్టీ నుండి మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపరావు మాట్లాడుతూ గతంలో బి.ఆర్. ఎస్ ప్రభుత్వ హాయంలో శ్రీనివాస నగర్ ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇప్పించుటకు కృషి చేసిందని, ఇప్పుడున్న సమస్య విషయంలో కూడా పార్టీ అండగా వుంటుందన్నారు. సి.పి.ఐ.యం.ఎల్ పార్టీ నుండి శోభారాణి మాట్లాడుతూ పేదల పక్షాన ఎప్పుడు ఎర్రజెండా పార్టీలు పోరాడుతూనే వుంటాయన్నారు. అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ బి.ఆర్. ఎస్. పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానానికి ఆమోదించి మద్దతు పలకటం అభినంద నీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనివాసురావు, ూఖ సైదులు, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, ూఖ మీరా సాహెబ్, ఎస్ నవీన్‌రెడ్డి, న్యూ డెమోక్రసీ నాయకులు, దూదేకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, పలు సామాజిక వేత్తలు, పర్యావరణ వేత్తలు, వ్యాపార వేత్తలు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# ఇల్లు కూల్చిన ఘటనపై ఏసీపి ధర్యాప్తు



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఇటీవల రఘునాథపాలెం మండలం లోని పువ్వాడ ఉదయ్ నగర్ పంచాయతీ కేంద్రంలో రాత్రి పూట ఇల్లు కూల్చిన ఘటనపై ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి శుక్రవారం సాయంత్రం సంఘటన స్థలాన్ని సందర్శించి, దర్యాప్తు చేపట్టారు. కాగా దర్యాప్తు కన్నముందు ఒకరోజు గురువారం నాడు రంగనాథ పాలెం పోలీసులు ఈ ఉదంతంపై పలు సెక్షన్లతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. నిందితులు యాకూబు, ఎలుక శివ , ఇస్మాయిల్, వీరన్న, శివ, సిద్దయ్య లతోపాటు మరికొందరిపై ఈ కేసును నమోదు చేశారు. ఇటీవల ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఖమ్మంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా బాధితులు ఆయనను కలిసిన అనంతరం ఈ కేసు నమోదు కావటం జరిగిందని పేర్కొంటున్నారు. గత సంవత్సరం నవంబర్ లో కూడా ఇదే ఇల్లును ధ్వంసం చేశారని బాధితులు ఈ సందర్భంగా తెలిపారు. గతంలోనూ ఇటీవల కాలంలో ఇల్లు కూల్చిన ఘటన సందర్భంగా నిందితులు బాధితులను కులం పేరుతో దూషించటం కారణంగానే ఈ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది.